జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ ఆదివారం 10 మే 2026 సంపుటి : 16 సంచిక : 97 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# బండి వ్యవహారంపై బీజేపీ మౌనం

ప్రధాని పర్యటనకు ముందు రోజే సంచలన ఘటన
బండి సంజయ్ ఒత్తిడితో కేసు నమోదులో జాప్యం
కేంద్ర మంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు
బాలికకు న్యాయం చేయాలంటోన్న సభ్య సమాజం
నోరు విప్పని బీజేపీ ఎంపీ అర్వింద్, కాంగ్రెస్ నేతలు



**నిజామాబాద్**

నిత్యం నోటికి ఏది వస్తే అది వాగి రాజకీయంగా ప్రధాన శీర్షికల్లో నిలిచే బండి సంజయ్ ఇప్పుడు మరోమారు వార్తల్లో నిలిచాడు. తన కుమారుడు వ్యవహారంలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాడు. అభం శుభం తెలియని ఓ మైనర్ బాలికలను మద్యం తాగించి అత్యాచారం చేసిన ఘటనలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడిపై హైదరాబాద్‌లో పోక్సో కేసు నమోదైంది. మూడు నెలల క్రితం జరిగిన ఈ అంశంలో కేసు కాకుండా అధికార దుర్వినియోగానికి బండి సంజయ్ పాల్పడ్డట్లుగా తెలుస్తోంది. బాధితులు మొక్కవోని దీక్షతో న్యాయం కోసం పోరాటం చేయడంతో సరిగ్గా ప్రధాని నరేంద్ర మోడీ సభకు ఒక రోజు ముందు ఎట్టకేలకు కేసు నమోదు చేయాల్సిన దుస్థితి తెలంగాణ పోలీసులకు ఏర్పడింది. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కుమారుడిపై కేసు కాకుండా ప్రయత్నాలు సాగించినట్లుగా బాధిత వర్గాలు ఇప్పటికే ఆరోపిస్తున్నాయి. మోడీ సభలో ప్రాణ త్యాగానికైనా సిద్ధమని బాధిత కుటుంబం ప్రకటన చేయడంతో పోలీసులు దిగొచ్చి బండి సుపుత్రుడిపై పక్కా ఆధారాలతో కేసు నమోదు చేశారు. - మిగతా 2లో

## రైతు గోస పట్టదా అధికారుల తీరుపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి.



# ఆ భూముల జాడేదీ



21 వేల ఎకరాల ప్రభుత్వ భూములేవి.?
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భూభాగోతం...
ధరణీ పేరుతో ప్రభుత్వ భూములకు ఎగనామం...
రెవెన్యూ అధికారుల చేతి వాటం... రికార్డులు మాయ

## బస్టాండ్ ఉన్న రోడ్డు మీదే ప్రయాణికుల అవస్థలు

యోదాను యోధులే ఏం. ఎల్. ఏ. లు నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రం నుండి యోధాను యోధులైన స్వర్గీయ అర్గుల రాజారాం, సుశీల రాజారాం గడ్డం, (కాంగ్రెస్) మధుసూదన్ రెడ్డి(టి.డి.పి) కేఆర్ సురేష్ రెడ్డి (కాంగ్రెస్)నుండి మూడు సార్లుగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా కూడా పని చేసారు.ప్రశాంత్ రెడ్డి (టి.అర్. ఏస్)రెండు సార్లు ఏం.యెల్.ఏ గా ఎన్నికై గతంలో బి.అర్.ఏస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా బాల్కొండ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించటం విశేషం. బాల్కొండలో బస్టాండ్ లేకపోవడం విచిత్రంగా అనిపిస్తుంది.ప్రయాణికులు రోడ్డు ప్రక్కనే నిలుచుని వివిధ ప్రాంతాలకు వేళ్ళు చున్నారు.





# జిల్లాలో లక్షా 95వేల 411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసాం



**-జిల్లా సహకార అధికారి రామ్మోహన్ రావు**

**నాగిరెడ్డిపేట్,మే9(ప్రజాజ్యోతి):** జిల్లాలో లక్షా 95వేల 411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ రావు అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్,గోపాల్ పెట్ లో సొసైటీల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రైతులు,కేంద్రం నిర్వాహకులు, కూలీలు,హమాలీలతో ధాన్యం సేకరణకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని సిబ్బందికి ఆదేశించారు.నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం తీసుకొచ్చిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడేలా చూడాలన్నారు.ధాన్యం కొనొగోళ్లలో జాప్యం చేయవద్దని,లారీల కొరత లేకుండా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని లారీల కొరత లేకుండా చూస్తామని రైతులకు సూచించారు.జిల్లాలో శుక్రవారం నాటికీ 233 సొసైటీ కేంద్రాల ద్వారా ఒక లక్షా 38వేల 657 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని,184 ఐకేపీ కేంద్రాల ద్వారా 56 వేల 755 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని ఆయన తెలిపారు.మొత్తం జిల్లాలో నేటివరకు 18 వేల 490 రైతులకు గాను 1లక్షా 95వేల 411 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 303కోట్ల 62 లక్షల రూపాయలు జమ చేశామని ఆయన సూచించారు.ఆయన వెంట సొసైటీ మానిటరింగ్ అధికారి రాధికా,సొసైటీ సిఈవోలు మురళి, సందీప్ లు, రైతులు ఉన్నారు.

# బొల్లారం పాఠశాలలో ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

**-మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి**



**నాగిరెడ్డిపేట్,మే9(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో సృజనాత్మకత,నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ నెల 11 తేదీ నుంచి 25 తేదీవరకు పాఠశాలలోని కంప్యూటర్ బేసిక్స్,ఇండోర్ గేమ్స్,మ్యాథమెటిక్ ట్రిక్స్, టైలరింగ్ తదితర అంశాలపై పాఠశాలలో ఉదయం 8.00 నుండి 12.00 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కావున మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆసక్తి గల విద్యార్థులు బొల్లారం ప్రభుత్వ పాఠశాలతో పాటు 9440945927,9848583624 ఫోన్ నెంబర్ లకు సంప్రదించాలని సూచించారు.

# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టల అందజేత

**టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**



**కామారెడ్డి ప్రతినిధి మే 09. (ప్రజాజ్యోతి)** శనివారం కామారెడ్డి పట్టణ వడ్లూరు గ్రామానికి చెందిన గోనుగొప్పల సావిత్రి- లింగం కూతురు సాక్షి ( హేమలత) పెళ్లికూతురి తల్లి మరియు,కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా పెళ్లి కార్యక్రమంలో వచ్చి పుస్తె మట్టలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో, ప్రధాన కార్యదర్శి,జూలూరి సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు, సలీం, రంగ రమేష్ గౌడ్, బండారి శ్రీకాంత్, సునీల్ గౌడ్, ఆబిద్, అరుణ్, శశి, ఉన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్‌కు చెక్

**ఈ సంవత్సరం కామారెడ్డి జిల్లాలో 3,510 కేసుల్లో 42.01 లక్షల జరిమానా 508 మందికి జైలు శిక్షలు జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర**





**కామారెడ్డి ప్రతినిధి మే 09. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ ఏడాది జనవరి 1 నుండి మే 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 3,510 మందికి కోర్టులు శిక్షలు విధించాయి. వీరిపై మొత్తం ?42,01,000 భారీ జరిమానా విధించగా, సమాజ భద్రతను దృష్టిలో ఉంచుకుని 508 మందికి జైలు శిక్షలు ఖరారయ్యాయి. ఈ చర్యలు మద్యం సేవించి వాహనం నడపడం పట్ల పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

శిక్షల తీవ్రతను పరిశీలిస్తే, 499 మందికి ఒక రోజు నుండి ఐదు రోజుల వరకు జైలు శిక్షలు పడగా, నేర తీవ్రత ఎక్కువగా ఉన్న తొమ్మిది మందికి వారం నుండి 15 రోజుల వరకు జైలు శిక్ష విధించారు. అదేవిధంగా ఇద్దరు నిందితులకు ఏకంగా 31 రోజుల పాటు జైలు శిక్ష ఖరారైంది. ఈ గణాంకాలే సాక్ష్యంగా, మద్యం తాగి రోడ్డు మీదకు వస్తే కేవలం జరిమానాతో తప్పించుకోవడం సాధ్యం కాదని, అవసరమైతే జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనం నడపడం అనేది కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, అది ప్రాణాలతో చెలగాటమాడటంతో సమానమని హెచ్చరించారు. “మద్యం మత్తులో వాహనం నడుపుతున్నప్పుడు స్టీరింగ్‌పై ఉన్నది మీ చేయి కాదు… అది యమపాశం” అని పేర్కొంటూ, కేవలం జరిమానా కట్టి తప్పించుకోవచ్చనే భావన పూర్తిగా తప్పని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన వారిపై చట్టప్రకారం ఒక రోజు నుంచి నెల రోజుల వరకు జైలు శిక్షతో పాటు జరిమానాలు పడే విధంగా చర్యలు తెసుకుంటున్నాం అని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పి అన్నారు.

# తోటి ఉద్యోగుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**నాగిరెడ్డిపేట్,మే9(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద సొసైటీలో స్టాఫ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తన్న నర్సింలు ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి కామారెడ్డి జిల్లా సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి,శనివారం యూనియన్ తరపున రూ.21వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ సందీప్,యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, మాజీ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు తగదు.

**అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు వార్త కథనాలు**

**తప్పుడు కథనాన్ని ప్రచురించిన దినపత్రికపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

**కాంగ్రెస్ నాయకులు డిమాండ్**





**కామారెడ్డి ప్రతినిధి, (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అవినీతి లేని మంచి పరిపాలన అందిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుపై అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేసారు. ఓ దినపత్రికలో తప్పుడు కథనాలను ప్రచురించారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,ఎక్కడా ఒక పైసా కూడా అవినీతి లేకుండా నిజాయితీగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని అన్నారు.శుక్రవారం ఓ దినపత్రికలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పై,అసత్య కథనాలను ప్రచురించారని,ఆ కథనంలో ఇలాంటి నిజాలు లేవని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అని, అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కావాలనే రాజకీయ దురుద్దేశంతో ఇలాంటి కథనాలను ప్రచురిస్తున్నారని వారు మండిపడ్డారు. నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ఎల్లారెడ్డి అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అని,అలాంటి నాయకుడిపై దుష్ప్రచారం చేయడం సరికాదని ఎద్దేవా చేశారు.ఓ పత్రికలో డబ్బులు ఇవ్వలేదనే కారణంతో కావాలనే అసత్య వార్తలు ప్రచురిస్తున్నారని,ఈ వ్యవహారంపై సంబంధిత దినపత్రిక యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే స్పందించకపోతే సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభిమానులు,కాంగ్రెస్ శ్రేణులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

**గజ్యా నాయక్ తండ లో 99 రోజుల ప్రణాళిక**




**కామారెడ్డి ప్రతినిధి మే 09. (ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండ చౌరస్తా పరిధిలో శనివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వేదిక లో ఇరిగేషన్ ఏఈ వంశీ కృష్ణ, వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్స్, గ్రామస్తులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఏఈఓ అగ్రికల్చర్, ప్రజలు పాల్గొన్నారు. చెరువులలో పూటిక తియ్యడం ముళ్ల పొదలు తొలగించడం నీటిని సమృద్ధిగా వాడడం మరియు బఫర్ జోన్ పై కాంగ్రెస్ సీనియర్ నేత రావుల ప్రభాకర్ మాట్లాడుతూ బఫర్ జోన్లో గ్రామ పంచాయతీ భవనం మరియు రైతు వేదిక, చేపల షెడ్, కల్లు దుకాణం, గంగమ్మ గుడి, ఇవన్నీ బఫర్ జోన్లో ఉన్నాయని వాటి పై చర్యలు తీసుకోవడం కొరకు అట్టి బిల్డింగ్ కు ఎంబి రికార్డ్ చేసిన పంచాయతీ రాజ్ ఏఈ, డివిజనల్ ఇంజనీర్ లు ఎలా బిల్ చేసింద్రో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం, కాంట్రాక్టర్ పై చర్యలు లాంటివి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరోగ్య నేషనల్ క్వాలిటీ బృందం పర్యవేక్షణ

**రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య**





రామారెడ్డి మే 09(ప్రజా జ్యోతి) రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ బృందం డాక్టర్ జాశ్వ అభిషేక్ బండాలా, డాక్టర్ రాజేష్ మిశ్రా లు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా లేబర్ రూమ్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, ఓపీ విభాగం, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విభాగాలను బృందం పరిశీలించింది. తనిఖీల సందర్భంగా పీహెచ్‌సీలో ఉన్న కొన్ని లోపాలను అధికారులు గుర్తించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎం. సురేష్ మాట్లాడుతూ, తనిఖీ బృందం సూచించిన లోపాలను త్వరితగతిన సరిదిద్దుతూ సేవలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. తనిఖీ తుది ఫలితాలు మరో ఒకటిన్నర నెలలో వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విద్య, డాక్టర్ రోహిత్, డాక్టర్ రాజు గౌడ్, వైద్యాధికారులు డాక్టర్ యెమీమా, డాక్టర్ విజయమహాలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్లు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. అని వైద్యధికారి సురేష్ తెలిపారు.

# గంగమ్మ తల్లి కి బోనం

**బైండ్ల, పోతరాజుల విన్యాసాలు**
**బోనం ఎత్తిన మహిళలు**
**సేవతో విగ్రహాల ఊరేగింపు**
**గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో**





**రామారెడ్డి మే 09(ప్రజా జ్యోతి)** కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారమై అమ్మ అని అడిగిన వారికి అనుగ్రహిస్తూ శరణు కోరిన వారికి చెంతన నిలిచి సిరి సంపదలను స్థిరముగా అందిస్తూ గ్రామాన్ని సుభిక్షంగా ఉంచడానికి చేపట్టిన మహాత్కర కార్యక్రమం గంగమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభం స్థాపన, వివిధ రకాల దేవతలను ప్రతిష్టాపించడం, జరిగింది. ఈ యొక్క కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం అమ్మవారికి బోనాల పండుగను నిర్వహించారు.వర్షాలు బాగా కురవాలని, ఊరు చల్లగా ఉండాలని కోరుకుంటూ గ్రామ దేవత గంగమ్మకు భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించడం గంగపుత్రుల ఆనవాయితీ.సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గంగమ్మ తల్లి బోనాల పండగను గంగపుత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ యొక్క పండగను వారి కుల దైవంగా భావించి పవిత్రంగా పండగ నిర్వహిస్తారు. మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని, డప్పు చప్పుళ్లతో, పోతురాజుల విన్యాసాలతో గంగమ్మ ఆలయానికి చేరుకుని, ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించడం జరిగింది.గంగమ్మ తల్లి బోనాలు చాలా ఘనంగా సాధారణంగా వైశాఖ మాసంలో లేదా గంగపుత్రుల సంఘం నిర్ణయించిన తేదీల్లో ఈ బోనాల జాతర నిర్వహిస్తారు. కొత్త మట్టి పాత్రలలో (బోనం) వండిన అన్నం, బెల్లం, పాలు సమర్పించి, వేపాకులతో అమ్మవారిని పూజిస్తారు. ఈ జాతరలో భాగంగా గంగమ్మ తల్లికి ప్రత్యేక శోభాయాత్ర, వారి కులవృత్తి వలతో పల్లకి సేవలు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ఎత్తున జన సందోహంతో అమ్మవారికి బోనాలను సమర్పించడం జరిగింది. తదుపరి ఆలయ ప్రాంగణంలో భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

## కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకని ప్రకటించిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి మే 09. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ (టిపివైసి) సంస్థాగత బలోపేతంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు మరియు పట్టణానికి నూతన అధ్యక్షులను నియమిస్తూ నియామక పత్రాలను విడుదల చేశారు. ఏఐసీసీ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖాలిద్ అహ్మద్ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, గార్ల ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగినాయి.

నియామకమైన వారి వివరాలు:

1. అజ్మత్ ,కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు
2. హన్మండ్ల రామ్ కుమార్ కామారెడ్డి రూరల్ మండల అధ్యక్షులు
3. శ్రీరామ్ వెంకటేష్ ,భిక్నూర్ మండల అధ్యక్షులు
4. టి. ప్రభాకర్ గౌడ్ రాజంపేట మండల అధ్యక్షులు
5. ఎం. మహేష్, బీబీపేట మండల అధ్యక్షులు
6. పిన్నం నాగేంద్ర వర్మ దోమకొండ మండల అధ్యక్షులు
7. సమరసింహా రెడ్డి పాల్వంచ మండల అధ్యక్షులు
8. రాజా రెడ్డి,మాచారెడ్డి మండల అధ్యక్షులు గా నియమితులయ్యారు

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ,,

నూతనంగా నియామకమైన అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, యువతను ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర నాయకత్వం మరియు జిల్లా ఇంచార్జుల పర్యవేక్షణలో వీరంతా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షులకు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలియజేశాయి.

# సార్లూ రారు. పర్యవేక్షణ చేయరూ

**ఎమ్మెల్యే ఆదేశించిన కానరాని ఫలితం**
**మిల్లుల తీరుతో ఆందోళనలో రైతన్నలు**

బీర్కూర్, ప్రజాజ్యోతి, మే 09 కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందుదామనుకుంటే తీరా పలు మిల్లులలో అదనపు తరుగుతో రైతులను దోపిడి చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని పలు మిల్లుల్లో ఈ తతంగంతో రైతులు విసిగిపోయి రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నా.. ఆ పాటికే సమఃస్యను పరిష్కరిస్తామని చెప్పి మళ్లీ పర్యవేక్షణ చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆయా గ్రామాల రైతులు బహిరంగంగా అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. దేశానికి రైతే రాజు..., రైతు దేశానికి వెన్నుముక.. అనే మాటలను అధికారులు, ప్రజాప్రతినిధులు సభలు, సమావేశాల సమయంలో ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నారు. కానీ రైతులకు న్యాయం చేయడానికి మాత్రం క్షేత్ర స్థాయిలో ఆ మాటలు కానరావడం లేదు. దీంతో పలు మిల్లర్ల తీరుతో రైతులు విసిగిపోతున్నారు. తమకు కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం మద్దతు ధరను పొందుదామనుకుంటే అధికారుల పర్యవేక్షణ లోపంతో తీవ్రంగా నష్టపోతున్నామని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రైతుల సమస్యలు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి రావడంతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఓ సమావేశంలో ఆయా మిల్లుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులకు సైతం రైతులకు ఇబ్బందులు పెట్టే మిల్లులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు సైతం ఇచ్చారు. కానీ క్షేత్ర స్థాయిలో నామమాత్రంగా అధికారుల పర్యవేక్షణ ఉండటంతో ముఖ్యంగా బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని ఆయా మిల్లులతో అదనపు తరుగుతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉమ్మడి బీర్కూర్ మండలంలో ప్రతిఏటా రైతులు రోడ్డు ఎక్కి ధర్నాలు చేస్తున్నా.. ఆ ఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవడం విఫలమవుతూనే ఉన్నారు.

**న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నా రైతులు.**

అదనపు తరగు విషయంలో ఆయా మిల్లుల తీరుతో బాధపడుతున్న రైతులు కొందరు న్యాయ పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నారు. కేంద్రాలకు తెచ్చి మద్దతు ధరను పొందుదామనుకుంటే ఆయా బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని ఆయా మిల్లుల తీరుపై న్యాయ పోరాటానికి రైతులు సిద్ధమవుతున్నారు. దీనికి అధికారుల పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని తెలుస్తుంది. ఎమ్మెల్యే ఆదేశాలను సైతం అధికారులు బేఖాతర్ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అదనపు తరగు విషయంలో ఏది ఏమైనా రైతులకు న్యాయం చేసేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అవసరం ఏంతైనా ఉంది.

# కారులో అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తుండగా భారీ పేలుడు

**మూడు కార్లు బైక్ దహనం**
**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని**
**దేవుని పల్లి లో ఘటన**





**కామారెడ్డి ప్రతినిధి మే 09. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవుని పల్లి ప్రాంతంలో శనివారం ఉదయం ఒక షెడ్లో అక్రమంగా కారులో గ్యాస్ ఫిల్లింగ్ చేస్తుండగా భారీ పేలుడు సంభవించింది. స్థానికుల కథనం ప్రకారం.. కారులోకి డొమెస్టిక్ సిలిండర్ నుంచి గ్యాస్ ను నింపుతుండగ జరిగిన పేలుడు ధాటికి భారీ శబ్దం వచ్చి దట్టమైన పొగలు చూట్టు పక్కన వ్యాపించాయి. ఈఘటనలో గ్యాస్ నింపుతున్న కార్ తో పాటు ఆ రేకుల షెడ్డులో ఉన్న మరో రెండు కార్లు, ఒక బైక్ దగ్ధమయ్యాయి. క్షణాల వ్యవధిలో జరిగిన ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. గ్యాస్ సిలిండర్ పేలుడు ధాటికి వచ్చిన శబ్ధంతో స్థానికులు ప్రాణాలు అరచేత పెట్టుకొని పరుగులు తీశారు. కొందరు స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో పైరింజన్ వచ్చి మంటలను ఆర్పేసింది. సకాలంలో పైరింజన్ లు వచ్చి మంటలు ఆర్పడంతో అవి ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా కట్టడి చేశారు. కామారెడ్డి లో చాలా చోట్ల ఇల్లీగల్ గా గ్యాస్ ను కార్లలో నింపుతున్నరాణి పట్టణ ప్రజల పేర్కొంటున్నారు. ఈ పేలుడుకు కారణమైన షెడ్ యజమాని తో పాటు, గ్యాస్ ఏజేన్సి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కామారెడ్డి లో ఇలాంటి ఘటన పునరుతం కాకుండా అక్కడక్కడ ఇల్లీగల్ గా కార్లలో గ్యాస్ నింపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తిప్పరం తండా క్రికెట్ టోర్నీలో చద్మల్ తండా విజయం





**గాంధారి, మే 09 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల పరిధిలోని తిప్పరం తాండ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా ముగిసింది. మొత్తం 23 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో చద్మల్ తాండ క్రికెట్ టీం జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుంది.శనివారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో లొంకా తండా జట్టు గుజ్జుల్ తండాపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. అనంతరం జరిగిన ఫైనల్ పోరులో చద్మల్ తండా జట్టు అద్భుత ఆటతీరుతో లొంకా తండాను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. మ్యాచ్ మొత్తం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసింది.టోర్నమెంట్ ముగింపు సందర్భంగా తిప్పరం తండా సర్పంచ్ గంగారాం, ఉపసర్పంచ్ గోపాల్, చద్మల్ తండా సర్పంచ్ దేవిసింగ్, ఉపసర్పంచ్ ప్రవీణ్ నాయక్ విజేతలకు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాతిరాం, బామన్ గోపాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం



**గాంధారి, మే 09 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని కాంగ్రెస్ గాంధారి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. గాంధారి మండలంలోని కరక్వాడీ గ్రామంలో లబ్ధిదారుడి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.తమకు సొంత ఇంటి కలను నిజం చేసినందుకు లబ్ధిదారుడు ఎమ్మెల్యేకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు

ఎంఈఓ ఆనంద్ రావు




**రామారెడ్డి మే 09(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డిపేట్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల అనుసారం మే 11 తేదీ నుండి మే 25వ తేదీ వరకు ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ హై స్కూల్ నందు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సమ్మర్ క్యాంపు నందు డ్రాయింగ్, కంప్యూటర్ ఎడ్యుకేషన్, యోగా, క్యారం, చెస్ మరియు క్రీడలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతిరోజు విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరుగుతుందని తెలిపారు.మండలంలో ఉన్న విద్యార్థులు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఆనంద్ రావు తెలిపారు.

## బాలుర వసతి గృహం వద్ద చెలరేగిన మంటలు



**నాగిరెడ్డిపేట్,మే9(ప్రజాజ్యోతి);** మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం వద్ద ఉన్న చెట్టుకు విద్యుత్ తీగలు తాకడంతో మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. వారి వివరాల ప్రకారం..... శనివారం సాయంత్రం మండల కేంద్రంలో అకాల వర్షం తో పాటు గాలి బీభత్సం సృష్టించింది. ఈ గాలి దుమారంకు విద్యుత్ వైర్లు చెట్టుకు తగడంతో భారీగా మంటలు చెలరేగాయి. కాగా మంటలు పెద్దగా రావడంతో స్థానికులు చెట్టుపై పిడుగు పడిందని అనుకున్నారు. ట్రాన్స్ఫార్మర్ వద్ద భారీ శబ్దం రావడంతో విద్యుత్ తీగల ద్వారా వంటలు వచ్చాయని, ఈ వసతి గృహం లో విద్యార్థులు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

## సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన పనులకు శ్రీకారం.



**(ప్రజాజ్యోతి, నందిపేట్ )** డొంకేశ్వర్ మండల కేంద్రంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం మొగ్గ పోసి పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గౌడ, బీసీ హక్కుల సాధన కోసం పోరాడిన సర్దార్ పాపన్న గౌడ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభ్యున్నతి కోసం పాపన్న గౌడ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.


ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘ గౌరవ అధ్యక్షుడు దశగౌడ్, మండల అధ్యక్షుడు నారా గౌడ్, మాజీ ఎంపీపీ టీసీ భూనా గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాయగౌడ్, నాయకులు నగేష్ గౌడ్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో స్ప్రింగ్‌ఫీల్డ్ హైస్కూల్ ప్రభంజనం

**277 మందిలో 259 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు**

**“సింహ గర్జన కేవలం శబ్దం కాదు. అది విజయాన్ని ప్రకటించే గంభీర స్వరం”**

**గాంధారి, మే 09 (ప్రజాజ్యోతి)** విద్యా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సదశివనగర్ మండలం లోని పద్మాజీవాడి ఇ రోడ్ లో ఉన్న స్ప్రింగఫిల్డ్ హైస్కూల్ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మరోసారి సత్తా చాటింది. పాఠశాల నుంచి పరీక్షలకు హాజరైన 277 మంది విద్యార్థుల్లో ఏకంగా 259 మంది 500కు పైగా మార్కులు సాధించి అద్భుత ఫలితాలు నమోదు చేశారు. విద్యార్థుల ప్రతిభతో పాఠశాల జిల్లాలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ ప్రశంసలు అందుకుంటోంది.పాఠశాల విడుదల చేసిన వివరాల ప్రకారం పీ సాయి వర్షిత 586 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, జీ పద్మశ్రీ, జే శివతేజ తలో 583 మార్కులు సాధించారు. ఆర్




హనీ, టీ విశ్వతేజ 582 మార్కులు, జీ సహస్ర, ఎల్ లక్ష్మి సహస్ర 581 మార్కులు, సుహానా 580 మార్కులు సాధించి టాప్ ర్యాంకుల్లో నిలిచారు.ఈ ఏడాది గణితం, సైన్స్ విభాగాల్లో విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచారు. గణితంలో 88 మంది విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించడం విశేషం. అలాగే 90కు పైగా మార్కులు సాధించిన వారి సంఖ్య గణితంలో 260 మంది, సైన్స్‌లో 262 మంది, ఇంగ్లీష్‌లో 140 మంది, హిందీలో 163 మంది, సోషల్‌లో 122 మంది, తెలుగులో 90 మంది ఉన్నారు.580కు పైగా మార్కులు సాధించిన వారు 8 మంది ఉండగా, 570--579 మధ్య 22 మంది, 560--569 మధ్య 37 మంది, 550--559 మధ్య 42 మంది, 500--549 మధ్య 150 మంది విద్యార్థులు నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీరబాద్రప్ప, డైరెక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ, “సింహ గర్జన కేవలం శబ్దం కాదు... అది విజయాన్ని ప్రకటించే గంభీర స్వరం” అని పేర్కొన్నారు. విద్యార్థుల కష్టపాటు, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ఘన విజయం సాధ్యమైందని తెలిపారు.

# ఇస్రోజీవాడిలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవాలకు సర్వం సిద్ధం

**మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు**

**భారీగా తరలిరానున్న భక్తజనం**





**కామారెడ్డి రూరల్ మే 9 ప్రజా జ్యోతి** ప్రత్యేక పూజలు, బోనాలు, ఎడ్లబండ్ల ఊరేగింపులు, ఒగ్గు కథలతో కళకళలాడనున్న ఇస్రోజీవాడి గ్రామంగ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామం మరోసారి ఆధ్యాత్మిక శోభతో కళకళలాడనుంది. గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నేటి నుండి 13-05-2026 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో జరిగే ఈ జాతరకు ఈసారి మరింత ఘనత చేకూర్చేందుకు గ్రామ ప్రజలు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. గ్రామంలోని ప్రతి వీధి పండుగ వాతావరణాన్ని తలపిస్తూ రంగురంగుల తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించబడింది. ఈ మూడు రోజుల మహోత్సవాలకు కామారెడ్డి జిల్లా పరిసర గ్రామాలతో పాటు దూర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలిరానున్నారని నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా గ్రామంలో భక్తుల కోసం ప్రత్యేక తాగునీటి సౌకర్యాలు, అన్నసంతర్పణ, వాహన పార్కింగ్, విద్యుత్ వెలుగులు, భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ యువత, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. తొలి రోజు గణపతి పూజలతో ప్రారంభం

జాతర కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా గణపతి పూజ, గౌరీ పూజలు నిర్వహించనున్నారు. అనంతరం నంద వద్దకు వచ్చుట కార్యక్రమం భక్తి వాతావరణంలో జరుగుతుంది. సాయంత్రం గ్రామ వీధుల గుండా సంప్రదాయ ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహించనున్నారు. రంగురంగుల అలంకరణలతో ఎడ్లబండ్లు ఊరేగింపుగా సాగుతుండగా భక్తులు హారతులు పట్టి స్వాగతం పలకనున్నారు. డప్పు వాయిద్యాలు, బాజాభజంత్రీల నడుమ జరిగే ఈ ఊరేగింపు జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

కుంకుమ పూజలు -- హోమాలు -- మహా అన్నసంతర్పణ

సోమవారం ఆలయం వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు, హోమాలు, శాంతి పూజలు నిర్వహించనున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టనున్నారు. వేలాది మంది భక్తులకు ప్రసాద వితరణ జరిగేలా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. రాత్రి 9 గంటల నుండి సింగరాయపల్లి కళాకారులచే ఒగ్గు కథ కార్యక్రమం నిర్వహించబడనుంది. తెలంగాణ సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించే ఒగ్గు కథను వీక్షించేందుకు భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం మంగళవారం ఉదయం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా జరుగనుంది. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారి కళ్యాణం నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకోనున్నారు. కళ్యాణం అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు బోనాల ఊరేగింపు ఘనంగా జరగనుంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు మోసుకుంటూ గ్రామ వీధుల్లో ఊరేగింపుగా పాల్గొననున్నారు. డప్పు చప్పుళ్లు, కోలాటాలు, భక్తి గీతాలతో గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోనుంది. రాత్రికి మరోసారి ఒగ్గు కథ కార్యక్రమం నిర్వహించనున్నారు. బుధవారం ముగింపు కార్యక్రమాలు జాతర చివరి రోజు బుధవారం బోనాలను సమర్పించడంతో ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గ్రామ ప్రజలు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక హారతులు సమర్పించి జాతర విజయవంతంగా ముగియాలని ప్రార్థించనున్నారు. జాతర ముగింపు సందర్భంగా గ్రామంలో భక్తి, ఆనందోత్సాహాలు నెలకొననున్నాయి. జాతర విజయవంతానికి గ్రామ ప్రజల సహకారం ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో జాతరను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కంచర్ల లక్ష్మణ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడు కడారి రాజమల్లు, క్యాషియర్ కనికంటి సాయిలు మాట్లాడుతూ భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మొగోల్ల సాయి గౌడ్, రామా గౌడ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోస పట్టదా అధికారుల తీరుపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి.





ప్రజా జ్యోతి,బాల్కొండ మే 9 “మిల్లర్లు చెప్పిందే ప్రభుత్వ పాలసీనా?” -- అధికారులపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే వేముల రైస్ మిల్లర్ల దందా ఆపండి.. అదనపు తరుగు పేరిట రైతులను నిలువు దోపిడీ చేస్తే ఊరుకోం. అధిక తరుగు తీస్తున్న ముకుంద రైస్ మిల్లును తక్షణమే సీజ్ చేయాలి రేపటి వరకు సమస్య పరిష్కారం కాకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరిక.

బాల్కొండ బాల్కొండ నియోజకవర్గంలోని కిసాన్ నగర్ మార్కెట్ యార్డ్ వద్ద ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, రైస్ మిల్లర్ల దోపిడీపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన మార్కెట్ యార్డ్‌ను సందర్శించి, క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచే జిల్లా అడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లైస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, రైతుల పక్షాన నిలదీశారు. “ఒక ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో ఉండి అరగంట నుంచి ఫోన్ చేస్తుంటే కలెక్టర్ అందుబాటులోకి రాకపోవడం ఏంటి?” అని అధికారులను ప్రశ్నించారు. రైతులు ఇక్కడ ఎండలో కష్టపడుతుంటే అధికారుల నిర్లక్ష్యం తగదని మండిపడ్డారు. కిసాన్ నగర్ మార్కెట్ యార్డ్ నుండి వెళ్తున్న ధాన్యానికి ముకుంద రైస్ మిల్లు యాజమాన్యం అడ్డగోలు నిబంధనలు పెడుతోందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. 41.5 కిలోలకు బదులు 44.5 కిలోలు (దాదాపు క్వింటాలుకు 10 కిలోల అదనపు తరుగు) ఇస్తేనే దించుకుంటామని లారీలను లేకుంటే దింపమని రైస్ మిల్లర్లు అనడం ఏంటి అని అధికారులను నిలదీశారు.

“నిబంధనలు పాటించని ఒక్క రైస్ మిల్లును సీజ్ చేయండి.. అప్పుడు అందరూ లైన్లోకి వస్తారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు రెండు మిల్లులను సీజ్ చేసి దారికి తెచ్చాను” అని అధికారులకు సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చినా, అదనపు తరుగు అడగడం మిల్లర్ల అహంకారానికి నిదర్శనమని అన్నారు.

**ప్రభుత్వానిదా మిల్లర్లదా రాజ్యాంగం:**

“పాలసీ ప్రభుత్వం తయారు చేస్తుందా? లేక రైస్ మిల్లర్లు తయారు చేస్తారా? ప్రభుత్వ యంత్రాంగం ఇంత చేతగానిదిగా ఎందుకు తయారైంది?” అని ఘాటుగా ప్రశ్నించారు. తహసీల్దార్లు, ఇన్-ఛార్జ్ అధికారులు మిల్లర్లకు, రైతులకు మధ్య నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రికార్డింగ్ సాక్ష్యం: ముకుంద రైస్ మిల్లర్ 44.5 కిలోలు అడుగుతున్న మాట వాస్తవమేనని, తన దగ్గర వీడియో రికార్డింగ్ సాక్ష్యం కూడా ఉందని అధికారులకు స్పష్టం చేశారు.తరుగు లేకుండా ధాన్యంతో అన్-లోడింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, లారీల సంఖ్యను పెంచి రవాణాను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. బోధన్, బాన్సువాడ ప్రాంతాల నుండి ట్రాన్స్పోర్ట్ వెహికిల్ డైవర్ట్ చేయాలన్నారు. ఈ రోజు సాయంత్రం లోపు సమస్య పరిష్కారం కాకపోతే, నేనే స్వయంగా ఆందోళన నిర్వహిస్తాను. రైతుల కోసం రోడ్డు మీదకు వస్తాను” అని అధికారులకు అల్టిమేటం జారీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి...

**- బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి..**



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి)** : సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పిలుపునిచ్చారు. శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో రుద్రూర్, పొతంగల్, వర్ని, కోటగిరి, మోస్రా, చింతకుంట మండల నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దినేష్ కులచారి మాట్లాడుతూ.. 25 సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రి గా ఉంటూ భారతదేశంలో అందరూ తన కుటుంబంలాగా, పిల్లలుగా భావిస్తూ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. బిజెపి తదుపరి లక్ష్యం తెలంగాణేనని వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా అధికారంలోకి వస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, బాన్సువాడ నియోజక వర్గం నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, ప్రశాంత్ గౌడ్, ఎల్తామ్ శంకర్, మండల అధ్యక్షులు, (బజరంగ్) హనుమాన్లు, ఏమూల నవీన్, పార్టీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, ఆవుల రమేష్, మోస్రా సర్పంచ్ భూపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బీవీ గుప్తా, చిదురా మహిపాల్, కటిక రామరాజు, ఏముల గజేందర్, బోజిగొండ అనిల్, వడ్ల సాయినాథ్, కుమ్మరి గణేష్, శ్రీనివాస్, తోట శంకర్, పార్వతి మురళి, శివప్రసాద్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కొత్తపల్లి రవికిరణ్...



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి)** : రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ అహ్మద్ కుమార్తె షేక్ తస్లీమ్ వివాహానికి శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రవి కిరణ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిరిగారి శేఖర్, శానం పోశెట్టి, షేక్ ఖదీర్, ల్యాబ్ శేఖర్, సాయిరాం, వెంకటేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూంపల్లిలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షుడు దినేష్ కులచారి



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే** 9 సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో భాగంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి గారు అమ్మవారు దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుక రాజేందర్ జిల్లా ఉపాధ్యక్షుడు నక్కరాశ్వర్ గారు సిరికొండ మండల అధ్యక్షులు గుర్రపు సంజీవ్ గారు రాజేశ్వర్ రెడ్డి గారు ధర్పల్లి మండలం నాయకులు రంగారెడ్డి, మహిపాల్ శ్రీనివాస్ , రాజన్న సిరికొండ నాయకులు లింబాద్రి గంగ మురళి, రాజు ,చింతకుంట రామస్వామి దేశ్య నాయక్ మోహన్ ,సాయిలు,తదితరులు పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్న మండల ఎంఈఓ మేడం



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 9** ఇందల్వాయి మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపల్లి యందు పదిహేను రోజుల పాటు వేసవి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి ఎస్ గాయత్రి మేడం తెలియజేశారు. పాఠశాలలలో కుట్లు, అల్లికలు ,ఇండోర్ గేమ్స్, యోగా ,ఆర్ట్స్, వ్యక్తిత్వ వికాసం, కథలు చెప్పడం లాంటి అనేక అంశాలు నేర్పించబడుతాయి. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు ఈ కార్యక్రమం మే 11వ తేదీన ప్రారంభమై మే 25వ తేదీన ముగుస్తుంది. కావున ఇందల్వాయి మండలంలోని 6వతరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని 15 రోజులపాటు వేసవి శిక్షణ కార్యక్రమం లో పాల్గొనవలసిందిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి ఎస్ గాయత్రి మేడం గారు తెలియజేశారు.

# జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**సిరికొండ ( ప్రజా జ్యోతి )**మే 9ఇల్లందు లో 11.12.13.న జరిగే ఏఐయుకెఎస్


**.ఏఐయుకెఎస్ – మాస్ లైన్ నేతల పిలుపు**



అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకెఎస్) జాతీయ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ పిలుపును ఇచ్చారు. సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామంలో శనివారం నాడు ఏఐయుకెఎస్ జాతీయ మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ మాట్లాడుతు: ఈనాడు దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాష్ట ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక సామ్రాజ్యంవాద. కర్పొరేట్ అనుకూల విధానాల వల్ల వ్యవసాయం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. రైతులకు లాభం మాట ఏమోగానీ సాగు అంటేనే విరక్తి కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. పంటలు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయి. గిట్టుబాటు ధరలు లభించడం లేదు శ్రమకు తగ్గిట్టుగా ఆదాయం రావటం లేదు. అప్పులు తీరే దారి లేక సాగును విడవటమో. ఆత్మహత్యలకు పాల్పడటమో జరుగుతున్నది ఈ బాదకరమైన విషయం. గ్రామాలు వేలవేలబోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం ఇతర పేదలను కలుపుకొని సమైక్యంగా ఉద్యమించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి పోరాటాలతోనే పాలకుల రైతు వ్యతిరేక విధానాలను కార్పొరేట్ దోపిడీని తిప్పి కొట్టగలం అందుకే ఇలాంటి పరిస్థితుల్లో అఖిలభారత మహా రైతు ప్రదర్శన మహాసభలకు దేశంలోని అనేక రాష్ట్రాల రైతు నాయకులు పాల్గొంటున్నారు మనం కూడా చైతన్యంతో పాల్గొని సంగటిత శక్తిని చాటుకుందాం రైతులు ఇతర పేదలు అభిమానులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకెఎస్) జిల్లా ప్రధానకార్యదర్శి బి బాబన్న, జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, జిల్లా కోశాధికారి ఎం లింబాద్రి, జిల్లా నాయకులు ఎం నరాగగౌడ్, బి సర్పంచ్ సాయిలు, వెల్డింగ్ రాజు, ఇస్త్రీ గంగారాం, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు బి కిశోర్, ఎం సాయిరెడ్డి, ఎస్ కిశోర్, కె ఆశిస్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఉన్నా రోడ్డు మీదే ప్రయాణికుల అవస్థలు








**ప్రజా జ్యోతి,బాల్కొండ మే 9** యోదాను యోధులే ఏం. ఎల్. ఏ. లు నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రం నుండి యోధాను యోధులైన స్వర్గీయ అర్గుల రాజారాం, సుశీల రాజారాం గడ్డం, (కాంగ్రెస్) మధుసూదన్ రెడ్డి(టి.డి.పి) కేఆర్ సురేష్ రెడ్డి (కాంగ్రెస్)నుండి మూడు సార్లుగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా కూడా పని చేసారు.ప్రశాంత్ రెడ్డి (టి.అర్. ఏస్)రెండు సార్లు ఏం.యెల్.ఏ గా ఎన్నికై గతంలో బి.అర్.ఏస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా బాల్కొండ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించటం విశేషం. బాల్కొండలో బస్టాండ్ లేకపోవడం విచిత్రంగా అనిపిస్తుంది.ప్రయాణికులు రోడ్డు ప్రక్కనే నిలుచుని వివిధ ప్రాంతాలకు వేళ్ళు చున్నారు. బాల్కొండ కు నూతన బస్టాండ్ ను 25-02-1991 పూర్వపు రోడ్లు భవనాల శాఖ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి ప్రారంభించారు.అప్పట్లో బాల్కొండ ఏం.యెల్ ఏ గా కే.ఆర్. సురేష్ రెడ్డి ఉన్నారు. బాల్కొండ బస్టాండ్ ప్రారంభించిన వారం రోజుల్లోనే బస్సులు బస్టాండ్ లోకి రావడం ఆగిపోయాయి, ఆ వారం లోనే కొందరు దోశీగలు బస్టాండ్ లోని బెంచీలు ఎత్తుకెళ్లారు, దాదాపు 34 సంవత్సరాల 10 నెలలపాటు (డిసెంబర్ 2024) బస్టాండు ఖాళీగానే ఉంది ప్రస్తుతము పశు వులు సేద తీర్చు కుంటున్నాయి రాత్రుల్లో "విటులకు విహారి "కేంద్రంగా మారిపోయింది పక్కనే సి.సి రోడ్డు (క)మిషన్ భగీరథ రోడ్డు ఉంది ఇదే గుట్ట పైకి రాత్రుల్లో మద్యం ప్రియులకు అడ్డగా మారి పోయింది సి.సి రోడ్డుపైనే మద్యం బాటిళ్లు పగిలిపోయిన మనకు కనిపిస్తాయి ఇదిలా ఉండగా ఈ బస్టాండ్ కొరకు యుంచి నటువంటి భూములు అన్ని ప్రస్తుతము మార్కెట్ రేట్ ప్రకారం కోట్ల రూపాయల విలువగల భూములే,ఈ భూములపై ఓ రాజ"క్రియా" పార్టీకి చెందిన నాయకులు బస్టాండ్ భూములను కబ్జా చేయడానికి బస్టాండ్ ప్రారంభం కాకుండా అడ్డు వేస్తున్నట్లు తెలుస్తుంది.

ప్రజల్లో ఆందోళన బాల్కొండ బస్టాండ్ లోకి బస్సులు రాకుంటే ప్రజల సహకారంతో జాతీయ రహదారిని దిగ్బందశీ చేస్తామని అల్లా కొండా ఖిల్లా పరిరక్షణ సమితి వారు ఆర్. టీ. సి ఉన్నత అధికాలకు హెచ్చరిస్తున్నారు.

# దళితులపై గన్నారం గ్రామస్తులు దాడి 61 మందిపై పోలీసులకు ఫిర్యాదు

**ఇందల్వాయి, మే 09, (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గన్నారం గ్రామంలో శనివారం ఉదయం భూ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. తన పట్టా భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించారని పేర్కొంటూ గన్నారం గ్రామానికి చెందిన దాసరి మహేష్ ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గన్నారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 856లో ఫిర్యాదుదారుడైన మహేష్‌కు 5 సెంట్ల భూమి ఉంది. గత 40 ఏళ్లుగా ఈ భూమి వారి కుటుంబ ఆధీనంలోనే ఉందని, అందులో ఒక చిన్న షెడ్డు నిర్మించుకోవాలని వారు భావించారు. అయితే, శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో గ్రామానికి చెందిన సుమారు 61 మంది వ్యక్తులు గుంపుగా వచ్చి, ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఈ ఈ యొక్క భూమిలో అక్రమంగా ప్రవేశించి మా భూమిలో ఉన్నటువంటి గట్టులను సీసీ కెమెరాలను బోర్లను, చెట్లను,చూసిక బోర్డులను, పెన్సింగ్




లను,పైపులైను ధ్వంసం చేశారని . ఈ విషయం తెలిసి మాతోపాటు మా వారందరూ వెళ్లి ఇలా ఎందుకు చేస్తున్నారని అడగగా అక్కడున్న వ్యక్తులు మమ్మల్ని మా ఆడవారిని ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ మమ్మల్ని చంపేస్తామని కులం పేరుతో దూషించారని అంతేకాకుండా మా భూమిలో ఉన్నటువంటి బోర్లను ధ్వంసం చేసి మా భూమిని మేము సాగు చేసుకోకుండా అడ్డుకుంటున్నారని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.



**పోలీసుల విచారణ:**

ఈ మేరకు బాధితుడు నిందితుల పేర్లతో కూడిన వివరణాత్మక ఫిర్యాదును ఎస్.ఐ (రా×) గారికి అందజేశారు. తమ భూమిని రక్షించి, అక్రమంగా చొరబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన మండల కాంగ్రెస్ నాయకులు

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** ఏర్గట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నపు అంజయ్య, జిట్టావోయినా రాజు, నాయుడు పోశెట్టి ఈ రోజు వేల్పూర్‌లోని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిక చేసిన నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా వాటిని సక్రమంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం, రైతుబంధు, బోనస్ వంటి హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, పంట కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని,తెలంగాణ కు కేసీఆర్ పరిపాలననే శ్రీరామ రక్షా అని, కేసీఆర్ ని తిరిగి అధికారంలోకి తీసుకురావడము కొరకే తిరిగి అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు.




ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజా పూర్ణనందం, ఎర్గట్ల సర్పంచ్ ఉపేందర్, మాజీ జడ్పీటీసీ గుళ్ళే రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ మధు, పార్టీ అధ్యక్షులు దేవుని నర్సయ్య, సొసైటీ చైర్మన్ బర్మా నర్సయ్య, ప్రభాకర్,కుశ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

బోధన్ లో ఈతవనం వృక్షాలను జెసిబి తో తొలగించి కాల్చివేసిన తోకల సాయి రెడ్డి...

ప్రజా జ్యోతి బోధన్.మే.9.. నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పసుపు ఆకు ప్రాంతంలో గౌడ్స్ కి సంబంధించిన సొంత భూమి సర్వే నెంబరు 594. 8 ఎకరాల ఆరు గుంటల భూమిలోఈతవనం ఉంది. ఇది మా కళ్ళు గీత కార్మికుల సంఘానికి చెందిన భూమి ఈ



ఈత వనం మా సొంత భూమిలోనే పెంచుతున్నాం ఈత వనం ద్వారా మా గీత కార్మికులు ఉపాధి అవకాశం పొందుతున్నారు. మా ఈతవనం పక్కన తోకల సాయి రెడ్డి అనే వ్యక్తి భూమి ఉంది అయితే ఈరోజు తెల్లవారుజామున అయితవనం చెట్లు నా భూమిలో ఉన్నాయని ఉదయం జెసిపిని తెప్పించి ఈత వృక్షాలను జెసిపితో పీకిపించారు

అనంతరం 50 నుండి 60 వృక్షాలను నిప్పంటించి కాల్చివేశారు. గీత కార్మికులు చాలా నష్టపోవడం జరిగింది గీత కార్మికుల ఉపాధి అవకాశాన్ని దెబ్బతీశాడని అతడు ఏదైతే వాడిన జెసిపి ఉందోదాన్ని వెంటనే సీజ్ చేయాలని మరియు అలాగే తోకల సాయి రెడ్డి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ సిఐ గారికి ఫిర్యాదు చేయడం అలాగే గౌడ సంఘం అధ్యక్షుడు గంగాధర్ గౌడ్. లింగ గౌడ్ వై రమేష్ గౌడ్. రాజేందర్ గౌడ్ సాయ గౌడ్ శంకర్ గౌడ్ నాగరాజుగౌడ్ జీవన్ గౌడ్. మరియు ఇతర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు

నర్సింగ్ పల్లి విశ్రాంత ఉద్యోగి ఇంట్లో వికసించిన మే పుష్పం

సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 9 సిరికొండ మండలం లో నర్సింపల్లి గ్రామంలో. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుని ఇంటి ఆవరణలో ప్రతి సంవత్సరం వేసవికాలం మే నెలలో వికసించే మే పుష్పం ఐదు పువ్వులు వికసించి పలువురిని కనువిందు చేస్తుంది ఈ సందర్భంగా పదవి విరమణ ఉపాధ్యాయుడు కాయిత సల్మాన్ సార్ మాట్లాడుతూ మే పుష్పం హిమాలయ పర్వతాల్లో వికసిస్తుందని గతంలో దినపత్రికల ద్వారా తెలిసేది కానీ అంతటి ఘన చరిత్ర గల మా ఇంటి ఆవరణలో పెంచడం వల్ల నాకెంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు




## 13న వంజరి సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి) :** ఈ నెల 13న జిల్లా వంజరి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు బోనేకర్ భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలో శనివారం వంజరి శివకుమార్ నివాసంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పత్రికను అందజేశారు. ఏప్రిల్ 19న జరిగిన జిల్లా వంజరి సంఘం కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్ను కున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా మాస్టర్ శంకర్, ప్రధాన కార్యదర్శిగా ధాత్రిక వేణుగోపాల్, కోశాధికారికా కరిపే మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈనెల 13న బుధవారం జిల్లా వంజరి సంఘం కళ్యాణ మండపంలో నూతన ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, భూపతిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్రెడ్డి తదితరులు హాజరుకానున్నారన్నారు.

## వికసించిన " మే" పుష్పం...





**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి) :** నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని కారంగుల దీవెన సిస్టర్ గృహంలో 'మే పుష్పం' వికసించి చూపరులను కట్టిపడేస్తోంది. సాధారణంగా మే నెలలో మాత్రమే పూసే ఈ పుష్పం ప్రత్యేకత ఎర్రటి రంగులో, గుండ్రంగా బంతి ఆకారంలో ఉండే ఈ పువ్వు చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. వర్షాకాలం ప్రారంభ సూచికగా, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న తరుణంలో వికసించే ఈ 'మే ఫ్లవర్' ఏడాది పొడవునా మొక్క దశలో ఉండి, కేవలం ఈ సీజన్‌లో మాత్రమే తన అందాలను వెదజల్లుతుంది. అరుదుగా కనిపించే ఈ పువ్వును చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

# ఆ భూముల జాడేదీ

**21 వేల ఎకరాల ప్రభుత్వ భూములేవి.?**
**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భూభాగోతం...**
**ధరణీ పేరుతో ప్రభుత్వ భూములకు ఎగనామం...**
**రెవెన్యూ అధికారుల చేతి వాటం... రికార్డులు మాయ**



**(ఎడ్ల సంజీవయ్య - నిజామాబాద్)** ప్రభుత్వ భూములపై లెక్కలు వేసేందుకు వైఎస్ఆర్ ప్రభుత్వం ల్యాండ్ బ్యాంక్ పేరుతో పూర్తి వివరాలను సేకరించింది. అ తర్వాత ప్రజలకు, ప్రజా అవసరాలకు, వరిశ్రమలకు అనుకూలంగా ఉన్న భూములను మూడు కెటాగిరిలుగా విడదీసీ జాబితాలను తయారు చేసారు. ఈ జాబితా ప్రకారం అప్పటి జిల్లా కలెక్టర్లు అ భూములను తగిన జాగ్రత్తలు చేసి నిఘా వేసారు. అదే ఆధారంతో రెవెన్యూ అధికారులకు బాధ్యతలను అఅప్పగించారు. ఇలా అప్పటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మూడు విభాగాల్లో 21 వేల 576 ఎకరాల భూమిని ప్రభుత్వ అధికారులు గుర్తించారు. మొదటి విభాగంలో 37 చోట్ల 2వేల 548 ఎకరాలు, రెండో విభాగంలో 69 చోట్ల 6 వేల 14 ఎకరాలు, మూడో విభాగంలో 205 చోట్ల 13 వేల 13 ఎకరాల భూమిని గుర్తించి వాటికి కావాల్సిన భద్రత ఏర్పాట్లు చేసారు. ఇలా మొత్తం నిజామాబాద్ ఉమ్మడి (నిజామాబాద్, కామారెడ్డి) జిల్లాలో 311 చోట్ల 21 వేల 576 ఎకరాలు గుర్తించారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ 2015 తర్వాత ఈ భూముల జాడ కనుమరుగు అవుతూ వస్తుంది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాడిన ధరణీ పోర్టల్ ప్రభుత్వ భూములు అన్యాకాంతం అవుతూ వచ్చాయి. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి సంక్షేమం పేరుతో, భూమి
కోనుగోలు పేరుతో ఎక్కడికక్కడ ప్రభుత్వ భూములను మాయం చేసారు. కొన్నిచోట్ల రెవెన్యూ రికార్డులను సైతం తారుమారు చేసారు. మరికోన్ని చోట్ల కబ్జాలు చేసి దర్జాగా అనుభవిస్తున్నారు.

**భూముల లెక్కలు ఇవి...**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 21 నేల 576 ఎకరాల భూమిని మూడు బాగాలుగా విభజించారు. వీటిలో అన్ని విధాలుగా ఉపయోగకరమైన భూమిని ఏ గ్రూపుగా, చిన్న చిన్న కుంటలు, చెట్లు ఉన్న భూమిని బి గ్రూపుగా, కొండలు, చిన్న చిన్న కమతాలంగా ఉన్న భూమిని సీ గ్రూపుగా విభజించారు. ఇలా ఏ గ్రూపులో 37 చోట్ల 2 వేల 548 ఎకరాలు, బి గ్రూపులో 69 చోట్ల 6 వేల 14 ఎకరాలు, సీ గ్రూపులో 205 చోట్ల 13 వేల 13 ఎకరాలను గుర్తించారు. ఇలా మొత్తం 311 చోట్ల 21 వేల 576 ఎకరాల భూమి ఉంది. వీటిలో అలాగే 100 ఎకరాల లోవు తాడు 261 చోట్ల 7 వేల 246 ఎకరాలు, 2 వందల ఎకరాల లోపు 20 చోట్ల 3 వేల 891 ఎకరాలు, 5 వందల ఎకరాల లోపు 15 చోట్ల 4 వేల 330 ఎకరాలు, వేయి ఎకరాల లోవు 3 చోట్ల 1715 ఎకరాలు, నేయి ఎకరాలకు పైన ఉన్న వాటిని మూడు చోట్ల 4 వేల 391 ఎకరాలను గుర్తించారు. ఇలా మూడు గ్రూపులుగా అయిదు విభాగాలుగా భూములను సర్వేచేసి గుర్తించి కార్మలు నమోదు చేసారు. కానీ ఇప్పుడు అ ధికారులు పూర్తిగా గల్లంతు అయ్యాయి. కనీసం జిల్లాలో పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నా ప్రభుత్వ భూమి లేదనే సమాధానం వస్తుంది. దీంతో అసలం ప్రభుత్వం గుర్తించి భూములు ఏమాయ్యాయి.? ఎవరి కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయో.? తొక్కలు తెలాల్సిన అసవరం ఉంది.

**ధరణితో దగా...**

బిఆర్ఎస్ హాయంలో వచ్చిన ధరణీ పోర్టల్ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయి. ఏకంగా కబ్జాలకు గురి చేసి తప్పుడు రికార్డులు తయారు చేసి ధరణీలోకి ఎక్కించుకున్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందులో కీలక పాత్ర ఉంది. ఉదహారణకు మాక్లూర్ మండలంలో ఉన్న వందల ఏకరాల అసైన్మెంట్, ప్రభుత్వ భూముల రికార్డులను మాయం చేసి కొందరు ఏకంగా అసైన్మెంట్ భూముల పేరా వట్టా పాసు వుస్తకాలు పొందారు. అ భూమిపై ఏన్ని ఫిర్యాదులు వచ్చిన అధికారులు వట్టించుకున్న పాపానపోలేదు. ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసారు. వీటిని ధరణీ పోర్టల్ రాగానే లక్షల రూపాయాలు లంచాలుగా ఇచ్చి రికార్డులను తారుమారు చేసారు. మరోవైవు అనే వట్టా పాసు పుస్తకాలను చూపి లెక్కకు మించిన ధరకు భూములను అమ్ముకున్నారు. ఇదంతా బహిరంగ రహస్యమే అయిన అధికారులు అటువైవునకు కన్నెత్తి చూడటం లేదు.

## కటిక చీకట్లో కారు దీపం లాంటిది

# కాళేశ్వరం ప్రాజెక్టు

**కాళేశ్వరాన్ని కించపరిస్తే, ముక్తేశ్వరుడి శిక్ష తప్పదు.. తస్మాత్ జాగ్రత్త..**

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట :** మేడిగడ్డ మరమ్మతులు చేతగాక, తమ్మిడిహట్టి వద్ద కాంగ్రెస్ డ్రామాలు. 150 మీటర్లకు ఒప్పందం జరిగితే కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో తట్టెడు మట్టైనా ఎందుకు తీయలేదు, కాంగ్రెస్ మంత్రులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదు..ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు. పక్క రాష్ట్రాలకు బహిరంగ లేఖలు రాస్తూ రెచ్చగొట్టడం మానేసి, కేసీఆర్ లా ఆ రాష్ట్రాలను మెప్పించి తెలంగాణ ప్రయోజనాలు సాధించడం నేర్చుకోండి.ఎల్ నినో ముప్పుతో రాబోయే కరువును ఎదుర్కోవాలంటే, తక్షణమే మేడిగడ్డ పిల్లర్లకు రిపేర్లు చేసి రైతాంగానికి సాగునీరు అందించాలి.బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్.తమ్మిడిహట్టి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని, బీఆర్ఎస్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ వద్ద కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయకుండా రాష్ట్ర ప్రయోజనాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గాలికి వదిలేసిందని, వచ్చే ఏడాది రాబోయే కరువును ఎదుర్కోవాలంటే మేడిగడ్డ రిపేర్లు వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్:ఆదిలాబాద్ జిల్లా తమ్మిడిహట్టి వద్ద కాంగ్రెస్ మంత్రుల హడావిడి చూసిన తర్వాత ఒక విషయం అర్థమవుతోంది..పని తక్కువ ప్రచారం ఎక్కువ. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు వాగుడు తప్ప చేతలు శూన్యం.ఎల్ నినో ప్రభావంతో కరువు వస్తుందని తెలిసినప్పుడు హడావిడిగా బాయి తవ్వినట్లు కాకుండా, ముందస్తుగా మేడిగడ్డ రిపేర్లు చేయాలి. కానీ దాన్ని వదిలేసి తమ్మిడిహట్టి కడుతున్నట్లు పేపర్లకు ఫోజులిస్తున్నారు. కురచ బుద్ధితో బీఆర్ఎస్ పై బురద జల్లే కార్యక్రమం తప్ప వారు చేస్తున్నది శూన్యం. 150 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి ఒప్పందం జరిగిందని మంత్రి వివేక్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఒక మంత్రి హోదాలో ఉండి ప్రజలు ఏమనుకుంటారన్న సోయి లేకుండా ఇంత పిచ్చి అబద్ధం మాట్లాడొచ్చా.నిజంగానే ఒప్పందం ఉంటే, ఉమ్మడి రాష్ట్రంలో ఏడున్నరేండ్లు అధికారంలో ఉండి కూడా తట్టెడు మట్టైనా ఎందుకు తవ్వలేదు.

# హైదరాబాద్‌లో నీటిగండం

**హైదరాబాద్ :** ఎండ తీవ్రత ఎలా పెరుగుతుందో.. హైదరాబాద్ లో నీటి కష్టాలు కూడా అలాగే పెరుగుతున్నాయి. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. వేసవి ఇంకా ముగియకముందే భూగర్భ జలాలు ఇంత దారుణంగా అడుగంటిపోవడం రాబోయే రోజుల్లో ఎదురయ్యే నీటి ఎద్దడికి ముందస్తు హెచ్చరికగా కనిపిస్తోంది. నగరం కాంక్రీట్ అడవిలా మారుతున్న తరుణంలో, వర్షపు నీరు భూమిలోకి ఇంకే మార్గం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తుతోందన్నది కాదనలేని వాస్తవం. హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జల మట్టాలు ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయి. కేవలం ఒక్క నెలలోనే నీటి మట్టం గణనీయంగా తగ్గిపోవడం గ్రేటర్ వాసులను భయాందోళనలకు గురిచేస్తోంది. భూగర్భ జల శాఖ తాజా గణాంకాల ప్రకారం, నగరంలోని మెజారిటీ ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రమాదకర స్థాయికి నీటి మట్టాలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో భూగర్భ జలాల పరిస్థితి ఇలా ఉంది. హైదరాబాద్‌లోని సుమారు 80 శాతం ప్రాంతాల్లో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే తక్కువ లోతుకు పడిపోయాయి. దీనివల్ల సాధారణ బోర్ల నుంచి నీరు రావడం కష్టతరంగా మారింది. నగర శివార్లలోని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఇక్కడ భూగర్భ జలాలు ఏకంగా 32 మీటర్ల (సుమారు 105 అడుగులు) లోతుకు పడిపోయాయి. అంటే ఇక్కడ నీరు దొరకాలంటే భూమిని మరింత లోతుగా తవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేగంగా మారుతున్న గణాంకాలు గతంతో పోలిస్తే ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గే వేగం పెరగడం నిపుణులను ఆశ్చర్యపరుస్తోంది. గత నెల రోజుల్లోనే పలు ప్రాంతాల్లో నీటి మట్టం సగటున 2 మీటర్ల మేర తగ్గడం గమనార్హం. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో భూగర్భంలో నీటి ఒత్తిడి పెరిగి, ఉన్న వనరులు కూడా త్వరగా హరించుకుపోతున్నాయి. దీనివల్ల ట్యాంకర్ల మీద ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. పరిష్కార మార్గాలు నీటి మట్టాలు ఇంత వేగంగా పడిపోవడానికి ప్రధాన కారణాలను అన్వేషించి పరిష్కరించుకోవాలి. నగరంలో విచ్చలవిడిగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణాలు, వందలాది బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు త్వరగా అయిపోతోంది. భారీ వర్షాలు కురిసినప్పుడు ఆ నీటిని భూమిలోకి ఇంకించే 'రెయిన్ వాటర్ హార్వెస్టింగ్' గుంతలు చాలా చోట్ల పనిచేయకపోవడం లేదా అసలు లేకపోవడం ప్రధాన సమస్య. నీటిని నిల్వ చేసే చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికావడంతో భూగర్భ జలాలు పునరుద్ధరణ కావడం లేదు. హైదరాబాద్‌లోని ఈ పరిస్థితి రాబోయే రోజుల్లో కేప్ టౌన్ వంటి 'డే జీరో' (నీరు పూర్తిగా అయిపోయే రోజు) పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది. ప్రతి ఇంటిలో వర్షపు నీటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం, నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారానే మన నగరాన్ని నీటి

## ప్యాడి సెంటర్లలో కనీస సౌకర్యాలు ఉంచాలి



**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి ) మే. 9** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో బాలయ్య తనిఖీ చేసిన పాడి సెంటర్లలో కనీస సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు వెంటనే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో బాలయ్య అధికారులను ఆదేశించారు. వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు పంపించే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మార్వో బాలయ్య అన్నారు. ట్రాన్స్పోర్ట్ కు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్ యజమాలతో మాట్లాడాలని ఎమ్మార్వో బాలయ్య అన్నారు ఆయన ఈరోజు స్టేషన్ తండ జికే తండా దొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని పాడి సెంటర్లను సందర్శించారు ఎక్కడైనా సౌకర్యాలు అందని యెడల మాకు చెప్తే మేము దాన్ని వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మార్వో బాలయ్య అన్నారు

## బండి వ్యవహారంపై బీజేపీ మౌనం..

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ ఎంపీ, కాంగ్రెస్ నేతల మౌనం..

ఈ వ్యహారంపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ ముఖ్య నేతలు మోనం వహించారు. సంబంధం లేని అంశాల్లో తలదూర్చే నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు అర్వింద్ కనీసం ఈ విషయం స్పందించలేదు. మీడియాకు కంట పడకుండా జాగ్రత్త పడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు కాంగ్రెస్ నేతలు సైతం బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యవహారంపై నోరు విప్పేందుకు సాహసించడం లేదు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బద్ధ శత్రువులుగా చలామణి అవుతున్నప్పటికీ రాష్ట్రంలో వింత పరిస్థితిలో కొనసాగుతున్నాయి. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ములాఖత్ అయ్యాయని ఎప్పటి నుంచో భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది.
అందుకు తగ్గట్లుగానే కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవ్వరూ కేంద్ర మంత్రి కుమారుడి అరాచకంపై మాట్లాడకపోవడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కేసీఆర్ కుటుంబంపై అనాగారికంగా, అనైతికంగా విమర్శలు గుప్పించి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సైతం మోనమే వహించడం చర్చనీయాంశం అవుతోంది. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా శత్రు పార్టీ బీజేపీపై విమర్శలు గుప్పించాల్సి ఉన్నప్పటికీ ప్రకటన చేయకపోవడంపై ప్రజలు చర్చించుకుంటున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుతో పాటుగా బీఆర్ఎస్ పార్టీపై సంబంధం లేని అంశాల్లో ఆధారాల్లేకుండానే నోటికొచ్చిన విమర్శలు చేసేందుకు పీసీసీ చీఫ్‌తో పాటుగా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఎప్పుడూ ముందుంటారు. బీజేపీ నేతల విషయానికి వచ్చే సరికి వెనుకడుగు వేయడంపై అనుమానాలు కలుగుతున్నాయి.

**బీజేపీకి మింగుడు పడని ఘటన...**

భారత రాష్ట్ర సమితి పార్టీపై నిత్యం అసత్య ఆరోపణలతో కాలం వెళ్లదీసే భారతీయ జనతా పార్టీకి మింగుడు పడని అంశంగా బండి సంజయ్ కుమారుడి వ్యవహారం దాపురించింది. ప్రధాని మోడీ పర్యటనకు సరిగ్గా ఒక రోజు ముందే ఈ వ్యవహారం రచ్చ జరగడంతో కాషాయ పార్టీలో కలవరం రేగుతోంది. బండి సంజయ్‌కు బీజేపీ నుంచి సపోర్ట్ కూడా లభించడం లేదు. బీజేపీ అధిష్టానం నుంచి కనీసం మద్ధతుగా ప్రకటన కూడా రాలేదు.
మరోవైపు మోడీ సభకు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను దూరం పెట్టినట్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. మొత్తానికి నరేంద్ర మోదీ పర్యటన ద్వారా ఏదో సాధిద్దామని భావించినప్పటికీ బండి సంజయ్ కుమారుడి ఘటనతో కమలం పార్టీలో ఒక్క సారిగా కుంగుబాటు మొదలైంది. దేశం కోసం... ధర్మం కోసం... అంటూ నినదించే బీజేపీ పార్టీలో కేంద్ర మంత్రిపై వేటు పడుతుందా? చట్ట ప్రకారం కేంద్ర హోంశాక సహాయ మంత్రి కుమారుడిపై చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ.

**మహబూబ్ నగర్ :** జిల్లాలో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డిఎస్పీ కోరారు.

## కొనుగోలు కేంద్రాలలో నెలల తరబడి రైతుల పడిగాపులు.

**వనపర్తి :** జిల్లాలో సివిల్ సప్ లై అధికారులు పూర్తిగా విఫలం. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించాలి.బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తున్నా రైతుల గోస అ ధికారులకు పట్టదా అని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున బిసి నాయకుల సమావేశంలో మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎటు చూసినా రోడ్డుపైన మొక్కలు, వడ్లు అరబోసి ఉండడంతో వ్యవసాయ మార్కెట్ కి వెళ్లి కొనుగోలు కేంద్రాలలో అక్కడ పరిశీలించగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న దన్నోజు అరవింద్ చారి ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వడ్లు, మొక్కజొన్నలు సకాలంలో కొనుగోలు చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు. నెలల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం మౌలిక వసతులు కూడా లేని పరిస్థితుల్లో మార్కెట్ యార్డుల్లో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు తరబడి ధాన్యం దగ్గర పడిగాపులు కాసే విధంగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. చలికి, ఎండకు, వానకు సంబంధం లేకుండా ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వం అధికారులకు వేతనాలు చెల్లిస్తుంటే, రైతులు మాత్రం ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా నెలల తరబడి నిరీక్షించాల అని ప్రశ్నించారు. కేవలం పైపై సమీక్షలు చేస్తే సరిపోదని, అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిలదీశారు. జిల్లాలో సివిల్ సప్లై వ్యవస్థ సక్రమంగా పని చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని, అలా జరగనప్పుడు దళారులు రైతులను నిలువున ముంచి తక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని, తక్షణమే ధాన్యం కాంటాలు చేసి ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు

## బిజినెస్

### హ్యుందాయ్ కొత్త ప్లాన్: ఏంటో తెలుసా?




టాటా మోటార్స్, మహీంద్రా వంటి స్వదేశీ బ్రాండ్‌ల కారణంగా.. హ్యుందాయ్ తన పట్టును కోల్పోతూ, భారతీయ ప్యాసింజర్ వాహన విభాగంలో తన రెండవ స్థానం నుంచి కిందికి జారిపోతోంది. ఈ కార్ల తయారీ సంస్థ తిరిగి పుంజుకోవడానికి సన్నద్ధమవుతూ.. కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొందడానికి ఒక ప్రణాళికను రూపొందించింది. కంపెనీ క్యూ4 ఆదాయాల ప్రకటన సందర్భంగా.. 2027 ఆర్థిక సంవత్సరంలో భారత మార్కెట్లో రెండు కొత్త ఎస్‌యూవీలను విడుదల చేయాలని యోచిస్తున్నట్లు హ్యుందాయ్ ప్రకటించింది. వీటిలో టాటా పంచ్ ఈవీకి పోటీగా నిలుస్తుందని భావిస్తున్న ఇన్‌స్టర్ ఈవీ, బేయాన్ ఆధారిత క్రాస్‌ఓవర్ ఉండే అవకాశం ఉంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఎండీ ఒ సీఈఓ తరుణ్ గార్గ్ ప్రకారం.. ఈ ఆర్థిక సంవత్సరంలో, రెండు పూర్తిగా కొత్త నేమ్‌ప్లేట్‌లను ప్రవేశపెట్టబోతున్నారు. వాటిలో ఒకటి కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగం, మరొకటి ఐసీఈ ఎస్‌యూవీ విభాగంలో ఉండనున్నాయి. భారతదేశంలోని ప్యాసింజర్ వాహన విభాగంలో పెద్ద భాగాన్ని ఆక్రమించిన, అత్యధిక డిమాండ్ ఉన్న వాహన విభాగాలైన కాంపాక్ట్ ాఖఎ, మిడ్–సైజ్ ాఖఎలలో ఈ రెండు కొత్త మోడళ్లను ప్రవేశపెట్టనున్నారు.

### బంధన్ బ్యాంక్ విస్తరణ

**హైదరాబాద్ :** తెలంగాణలో తన వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి ఒకేసారి మూడు శాఖలను ప్రారంభించింది బంధన్ బ్యాంక్. వీటిలో హైదరాబాద్‌లో రెండు శాఖలను ఆరంభించిన సంస్థ..మరొకటి మిర్యాలగూడలో నెలకొల్పింది. దీంతో తెలంగాణలో శాఖల సంఖ్య 162కి చేరుకున్నాయి. తమిళనాడులో ఐదు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో చెరో రెండు చొప్పున ప్రారంభించినట్లు బంధన్ బ్యాంక్ ఎండీ, సీఈవో పార్థ ప్రతీమ్ సేన్‌గుప్తా తెలిపారు. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో ఈ కొత్త శాఖలను ప్రారంభించినట్టు, తద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి వీలు పడనున్నదన్నారు.

Bandhan Bank

# కష్టాల్లో ఉన్నాం.. ఖర్చులొద్దు

**న్యూఢిల్లీ :** దేశీయ విమానయాన రంగ సంస్థ, టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిర్ ఇండియా.. వ్యయ నియంత్రణ దిశగా అడుగులేస్తున్నది. ఈ క్రమంలోనే 'సంస్థ కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. అనవసరపు ఖర్చుల జోలికి వెళ్లవద్దు' అని శుక్రవారం ఉద్యోగులకు యాజమాన్యం సూచించింది. అలాగే ఇప్పటికైతే ఉద్యోగాల తొలగింపులేమీ ఉండబోవని భరోసా ఇచ్చిన కంపెనీ.. కనీసం మూడు నెలలపాటైనా వార్షిక వేతనాల పెంపును వాయిదా వేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసినట్టు సమాచారం. ఎయిర్ ఇండియా సీఈవో, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్, సీఎఫ్‌వో సంజయ్ శర్మ, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ రవీంద్ర కుమార్ జీపీ.. టౌన్‌హాల్‌లో ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. వీరంతా కూడా ఉద్యోగులకు దుబారాపై దృష్టి పెట్టండని నొక్కిచెప్పినట్టు తెలుస్తున్నది.

**ఇదీ సంగతి..**

అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. ఓవైపు మార్కెట్‌లో విజృంభించిన ముడి చమురు ధరలు.. విమానయాన ఇంధనాన్ని 2.5–3 రెట్లు ఖరీదెక్కించాయి. మరోవైపు అమెరికాకు అండగా ఉంటున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తుండటంతో.. యూఏఈ, ఖతార్, కువైట్, సౌదీ, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాల్లో గగనతల ఆంక్షలు వచ్చిపడ్డాయి. ఈ ప్రభావం భారతీయ విమానయాన రంగంపై స్పష్టంగా పడుతున్నది. పెరిగిన నిర్వహణ ఖర్చులు, తగ్గిన ఆదాయం ఎయిర్‌లైన్స్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎయిర్ ఇండియా తాజా నిర్ణయాలే ఇందుకు నిదర్శనం. నష్టాల నుంచి గట్టెక్కడానికే ఈ వ్యయ నియంత్రణ చర్యలు అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా, గురువారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో తాత్కాలిక సెలవులు (ఈ సెలవులకుగాను ఉద్యోగులకు కంపెనీలు జీతాలు చెల్లించవు) సహా, వ్యయ నియంత్రణకున్న అన్ని అవకాశాలపై చర్చ జరిగింది. ఈ క్రమంలోనే ఉద్యోగులతో కంపెనీ ఉన్నతవర్గాలు పైవిధంగా చెప్పుకొచ్చాయి.




**మున్ముందు కష్టాలే..**

పొరుగున ఉన్న పాకిస్థాన్‌తో సరిహద్దు గొడవల దృష్ట్యా ఆ దేశ గగనతలాన్ని చాలాకాలం నుంచి వినియోగించుకోలేకపోతున్న భారతీయ విమానయాన సంస్థలకు.. గత 2 నెలలకుపైగా మెజారిటీ గల్ఫ్ దేశాలకూ స్వేచ్ఛగా వెళ్లలేని దుస్థితి తలెత్తింది. పశ్చిమాసియా సంక్షోభం.. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా తయారైంది మరి. నిజానికి దేశీయ విమానయాన పరిశ్రమకు గల్ఫ్ దేశాలకు వచ్చిపోయేవారి నుంచి పెద్ద ఎత్తునే ఆదాయం వస్తుంది. అయితే అక్కడి ఉద్రిక్తతలు ఈ బిజినెస్‌కు గండికొట్టాయి. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలకు దిగజారుతుండటం కూడా విమానయాన సంస్థల కష్టాలను పెంచేస్తున్నది. ఆయా సిబ్బందికి, విదేశీ ఎయిర్‌పోర్టుల్లో వినియోగించుకున్న సేవలకుగాను చెల్లింపులు డాలర్లలోనే ఉంటాయి మరి. మొత్తానికి ఎయిర్ ఇండియా నిర్ణయాల నేపథ్యంలో ఇతర దేశీయ విమానయాన సంస్థలూ ఇదే దిశగా పయనించేందుకు ఆస్కారం ఉన్నది. ఇప్పటికే ఆయా కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరుత్సాహకరంగా వస్తున్నది చూస్తూనే ఉన్నాం. గత కొద్ది రోజులుగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ తీవ్ర ఒడిదుడుకులకు షేర్లు లోనవుతున్నాయి. దీంతో భారతీయ విమానయాన పరిశ్రమకు మున్ముందు కష్టకాలమేనన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**తగ్గనున్న సర్వీసులు**

గగనతల ఆంక్షలున్న, నష్టాలు వస్తున్న మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించే లేదా నిలిపివేసే యోచనలో ఎయిర్ ఇండియా ఉన్నది. ఈ మేరకు సంస్థ సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ సంకేతాలిచ్చారు. ఈ జూన్–జూలైలో విమానాల సంఖ్య తగ్గవచ్చు. ప్రస్తుతం ఎయిర్ ఇండియా దాదాపు 190 విమానాలను నడుపుతున్నది. వారానికి సుమారు 8వేల సర్వీసులు నడుస్తున్నాయి గత ఆర్థిక సంవత్సరం ఇంచుమించుగా 62 మిలియన్ల ప్రయాణికులను తీసుకెళ్లింది.

# బంగారం, వెండి ధరలు: వారం రోజుల్లో ఊహించని మార్పు!

బంగారం వెండి ధరలు ఎప్పుడెలా ఉంటాయో ఊహకందకుండాపోయింది. ఈ రోజు తగ్గితే.. రేపు పెరిగిపోతున్న పరిస్థితులు వారం రోజుల్లో కళ్లకు కట్టినట్లు కనిపించాయి. ఈ కథనంలో ఏడు రోజుల్లో (మే 3 నుంచి మే 9 వరకు) పసిడి ధరలు ఎలా మారాయి. ప్రస్తుతం ఏ మార్క్ దగ్గర ఉన్నాయనే వివరాలు చూసేద్దాం.



హైదరాబాద్, విజయవాడ నగర్లో మే 3న (ఆదివారం) 1,50,930 రూపాయల వద్ద ఉన్న తులం గోల్డ్ రేటు నేటికి (శనివారం) 1,52,350 రూపాయల వద్దకు చేరింది. అంటే వారం రోజుల్లో రూ.1420 పెరిగిందన్నమాట. 22 క్యారెట్ల ధర ఈ సమయంలోనే 1,38,350 రూపాయల దగ్గర నుంచి రూ.1,39,650 వద్దకు (రూ.1300 పెరిగింది) చేరింది. ఇక చెన్నై నగరంలో వారం రోజుల్లో బంగారం ధరలు భారీగానే పెరిగాయి. మే 3న రూ.152730 వద్ద ఉన్న 10 గ్రాముల గోల్డ్ రేటు..154370 రూపాయల వద్దకు చేరింది. 22 క్యారెట్ల తులం బంగారం రేటు 1,40,000 రూపాయల దగ్గర నుంచి 141500 రూపాయల వద్దకు చేరింది. దీన్ని బట్టి చూస్తే పసిడి ధర వారం రోజుల్లో ఎంతలా పెరిగిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 1,51,230 రూపాయల వద్ద ఉన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 1,52,500 రూపాయల వద్దకు చేరింది. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.1,38,500 నుంచి రూ.1,39,800 వద్దకు చేరింది.

**వెండి ధరలు**

బంగారం ధరల మాదిరిగానే.. వెండి ధరలు కూడా అమాంతం పెరిగాయి. మే 3న రూ.2.70 లక్షల వద్ద ఉన్న కేజీ సిల్వర్ రేటు.. ఈ రోజు రూ.2.80 లక్షల వద్దకు చేరింది. దీన్నిబట్టి చూస్తే వెండి రేటు వారం రోజుల్లో రూ.10 వేలు పెరిగినట్లు స్పష్టమవుతోంది.

# గుజరాత్‌కు వరుసగా నాలుగో విజయం

**దంచికొట్టిన గిల్.. రషీద్ మ్యాజిక్**

**77 పరుగుల తేడాతో ఓడిన రాజస్థాన్**

**జైపూర్:** ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారిన దశలో గుజరాత్ టైటాన్స్(జీటీ) టాప్ గేరులో దూసుకెళ్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 84) మెరు పు బ్యాటింగ్‌కు తోడు రషీద్ ఖాన్ (4/33) స్పిన్ మ్యాజిక్ చేయడంతో వరుసగా నాలుగో మ్యాచ్‌లో గెలిచి రెండో ప్లేస్‌కు దూసుకొచ్చింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 77 రన్స్ తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. గిల్, సాయి సుదర్శన్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో55) ఫిఫ్టీలతో రాణించడంతో తొలుత జీటీ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. ఛేజింగ్‌లో రాయల్స్ 16.3 ఓవర్లలో152కే ఆలౌటై ఐదో ఓటమి మూటగట్టుకుంది. జడేజా (25 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), వైభవ్ సూర్యవంశీ (16 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 36) పోరాడారు. హోల్డర్ (3/12) మూడు వికెట్లు తీశాడు. రషీద్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

**గిల్–సుదర్శన్ షో**

ఓపెనర్లు సుదర్శన్– గిల్ పవర్ ప్లేలో దంచికొట్టడంతో టైటాన్స్‌కు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆర్చర్ వేసిన తొలి ఓవర్లోనే నాలుగు వైడ్స్, నోబాల్‌తో కలుపుకుని 18 రన్స్ టైటాన్స్ ఖాతాలో చేరాయి. బ్రిజేష్ రెండో ఓవర్లో ఫోర్, సిక్స్‌తో బాదుడుకు శ్రీకారం చుట్టిన సాయి.. ఆ వెంటనే దేశ్‌పాండేనూ అలాగే శిక్షించాడు. ఆర్చర్ ఐదో ఓవర్లో 4, 6, 4తో గిల్ సైతం జోరందుకోవడంతో పవర్ ప్లేలో జీటీ 82/0తో పటిష్ట స్థితిలో నిలిచింది. 30 బంతుల్లో సాయి అర్ధ శతకం పూర్తవగా.. పదోఓవర్లో సింగిల్‌తో గిల్ కూడా ఈ




సీజన్‌లో నాలుగో హాఫ్ సెంచరీ సాధించాడు. అయితే ఇదే ఓవర్లో సాయి.. లాంగాన్‌లో ఆర్చర్‌కు క్యాచ్ ఇవ్వడంతో 118 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వన్‌డౌన్‌లో వచ్చి సిక్స్, ఫోర్‌తో టచ్‌లో కనిపించిన బట్లర్ (13)ను జడేజా వెనక్కి పంపాడు. అయినా సుందర్ (37 నాటౌట్)తో కలిసి మరింత ధాటిగా ఆడేందుకు యత్నించిన గిల్.. చూడచక్కని షాట్లతో అలరించినా బ్రిజేష్ 17వ ఓవర్లో తుషార్‌కు క్యాచ్ ఇవ్వడంతో టైటాన్స్ స్పీడు తగ్గింది. ఒకదశలో 250 ప్లస్ స్కోరు చేస్తుందనుకున్న ఆ జట్టు.. ఆఖర్లో తడబడ్డా సుందర్, తెవాటియా (14 నాటౌట్) మెరుపులతో భారీ లక్ష్యాన్ని ఉంచింది.

**తిప్పేసిన రషీద్**

ఛేదనలో ఎప్పట్లాగే సూర్యవంశీ బ్యాట్‌కు పనిచెప్పడటంతో రాయల్స్ ఇన్నింగ్స్ ధాటిగానే మొదలైంది. ఆ సీజన్‌లో నాలుగోసారి సిక్స్‌తో ఖాతా తెరిచిన ఈ వండర్ కిడ్.. సిరాజ్, రబాడ బౌలింగ్‌లో భారీ షాట్లతో అలరించాడు. కానీ, మూడో ఓవర్లో సిరాజ్ వేసిన బౌన్సర్‌ను ఆడబోయి ఫైన్ లెగ్ వద్ద అర్షద్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే రబాడ.. స్టాండిన్ కెప్టెన్ జైస్వాల్ (3)ను ఔట్ చేయగా హెట్‌మయర్ (6) సైతం నిరాశపరిచాడు. జురెల్ (24).. సిరాజ్ ఐదో ఓవర్లో 6, 4, 6, 6తో 22 రన్స్ రాబట్టడంతో ఆ జట్టు ఛేదన దిశగా సాగుతున్నట్టే కనిపించింది. కానీ 8వ ఓవర్లో బౌలింగ్‌కు దిగిన రషీద్ మ్యాచ్‌ను వన్‌సైడ్ చేసేశాడు. జురెల్‌తో పాటు హార్డ్ హిట్టర్ ఫెరీరా (4)నూ క్లీన్‌బౌల్డ్ చేసి రాయల్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. తన తర్వాతి ఓవర్లో శుభం దూబే (15)ను కూడా బౌల్డ్ చేసిన రషీద్.. ఒంటరిపోరాటం చేస్తున్న జడేజాను ఏడో వికెట్‌గా ఎల్బీ చేయడంతో రాయల్స్ ఓటమి ఖాయమైంది. హోల్డర్ మిగిలిన ముగ్గురి పని పట్టాడు.

**వండర్ కిడ్ ఏ 100 సిక్సర్లు**

టీ20 క్రికెట్‌లో వేగంగా 100 సిక్సర్లు కొట్టిన ప్లేయర్‌గా, ఈ ఘనత సాధించిన పిన్న వయస్కుడిగా 15 ఏళ్ల సూర్యవంశీ రికార్డుకెక్కాడు. 515 బంతుల్లో అతను ఈ మార్కు అందుకొని కరణ్‌బీర్ సింగ్ (813 బంతులు) రికార్డు బ్రేక్ చేశాడు.

**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 20 ఓవర్లలో 229/4 (గిల్ 84, సుదర్శన్ 55, బ్రిజేష్ 2/47, యశ్‌రాజ్ 1/37);
రాజస్థాన్: 16.3 ఓవర్లలో152 ఆలౌట్ (జడేజా 38, సూర్యవంశీ 36, రషీద్ 4/33)

## పాక్ ప్లేయింగ్ ఎలెవన్‌లో భారత జట్టు

**బ్రాడ్‌కాస్టర్ ఘోర తప్పిదంతో నవ్వుల పాలు**

**ఢాకా:** పాకిస్థాన్, బంగ్లాదేశ్ తొలి టెస్టు సందర్భంగా మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న 'ఫాక్స్ 501 హెచ్‌డీ' చానల్ ఘోర తప్పిదం చేసి నవ్వులపాలైంది. రెండో రోజు ఆట ప్రారంభమవగానే పాక్ తుది జట్టు స్థానంలో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు ఆటగాళ్ల పేర్లను చూపించింది. అందులో ఇంకా టెస్టు అరంగేట్రం చేయని తిలక్, శివం దూబె పేర్లు కూడా ఉండటంతో నెటిజన్లు సదరు చానెల్‌ను ఓ ఆటాడుకున్నారు. ఈ మ్యాచ్‌లో బంగా తొలి ఇన్నింగ్స్‌లో 413 పరుగులకు ఆలౌటైంది. తర్వాత పాక్ 179/1తో రెండో రోజు ముగించింది.




## స్పోర్ట్స్

### బరువు పెరిగి పరువు తీశావు..

### పారిస్ ఒలింపిక్స్‌లో పతకం పోగొట్టావు

**సంచలన ఆరోపణలతో స్టార్ రెజ్లర్ వినేశ్‌కు రెజ్లింగ్ సమాఖ్య షోకాజ్**


**6 నెలల నోటీసు ఇవ్వలేదని ఫొగాట్ రీఎంట్రీకి మోకాలడ్డు**

**జూన్ 26 వరకు దేశీయ టోర్నీల్లో పోటీ పడకుండా నిషేధం**

**న్యూఢిల్లీ:** లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌పై ఫోకస్ పెట్టి తిరిగి మ్యాట్‌పైకి రావాలని నిర్ణయించిన భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) షాకిచ్చింది. అంతర్జాతీయ రెజ్లింగ్ సమాఖ్య (యూడబ్ల్యూడబ్ల్యూ) నిబంధనల ప్రకారం రిటైర్మెంట్ నుంచి తిరిగి వచ్చే అథ్లెట్లు పూర్తి చేయాల్సిన ఆరు నెలల నోటీసు గడువును



పాటించనందున జూన్ 26 వరకు ఆమెను దేశీయ పోటీల్లో పాల్గొనకుండా అనర్హురాలిగా ప్రకటించింది. అంతేకాకుండా క్రమశిక్షణా రాహిత్యం, డోపింగ్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణల కింద ఆమెకు 15 పేజీల షోకాజ్ నోటీసు జారీ చేసింది. దాంతో యూపీలోని గొండాలో ఆదివారం మొదలయ్యే నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నీలో ఆడే అవకాశాన్ని ఫొగాట్ కోల్పోయింది. ఇక, వినేశ్‌కు ఇచ్చిన నోటీసులో డబ్ల్యూఎఫ్ఐ సంచలన ఆరోపణలు చేసింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో బరువు పెరగడం వల్ల అనర్హతకు గురై భారత రెజ్లింగ్ ప్రతిష్టకు వినేశ్ నష్టం కలిగించిందని ఆరోపించింది. ఆ మెగా ఈవెంట్‌లో భారత్ గెలవాల్సిన పతకం ఆమె నిర్లక్ష్యం కారణంగా కోల్పోయిందని పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా 2024 మార్చిలో నిర్వహించిన ట్రయల్స్‌లో ఒకేసారి రెండు వెయిట్ కేటగిరీల్లో పోటీ పడటం, రెండు సార్లు డోపింగ్ పరీక్షలకు అందుబాటులో లేకపోవడం (2024 సెప్టెంబర్ 25, 2025 డిసెంబర్ 18) వంటి అంశాలను కూడా ప్రస్తావించింది. గతంలో బరువు నిర్వహణలో విఫలమైన ఇతర రెజ్లర్లపై కూడా తాము చర్యలు తీసుకున్నామని, వినేశ్ విషయంలోనూ నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించబోమని డబ్ల్యూఎఫ్ఐ స్పష్టం చేసింది. వినేశ్ 2024 డిసెంబర్ 14న తాను ఆగస్టు 2025 వరకు విరామంలో ఉంటానని తెలిపినప్పటికీ, నిబంధనల ప్రకారం రీఎంట్రీకి కనీసం ఆరు నెలల ముందుగా అధికారికంగా నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. ఈ ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు వినేశ్‌కు 14 రోజుల సమయం ఇచ్చింది. కాగా, షోకాజ్ నోటీసుపై పోరాటం చేస్తానని వినేశ్ సోషల్ మీడియా పోస్టులో తెలిపింది.



# రౌడీ గుండెలపై కాలు పెట్టిన కీర్తి సురేశ్.. విజయ్ బర్త్‌డే పోస్టర్!


విజయ్ దేవరకొండ నటిస్తున్న సినిమాల్లో రౌడీ జనార్ధన్ కూడా ఒకటి. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్, గ్లింప్స్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. విజయ్ బర్త్‌డే సందర్భంగా నేడు(మే 9) మరో కొత్త పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో రిలీజ్ చేసిన పోస్టర్‌లో సీరియస్ లుక్‌లో కనిపించిన విజయ్.. కొత్త పోస్టర్ లవ్లీగా కనిపించాడు. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు మేకర్స్. అందులో విజయ్ వర్షంలో తడుస్తూ, చేతిలో తుపాకీ పట్టుకొని కూర్చొని ఉండగా.. అతని గుండెలపై ఒక అమ్మాయి కాలు పెట్టినట్లు ఈ పోస్టర్ డిజైన్ చేశారు. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ నటిస్తున్నారు. తొలిసారి తూర్పుగోదావరి యాసలో విజయ్ మాట్లాడబోతున్నాడు. 80వ దశకం నేపథ్యంలో కథనం సాగుతుంది. ఈ ఏడాది చివరిలో ఈ చిత్రాన్ని విడుదల చేసే అవకాశం ఉంది.

# ఫుల్ స్వింగ్‌లో రవితేజ 'ఇరుముడి'.. షూటింగ్ చివరి దశకు చేరిన మాస్ మహారాజ మూవీ!




మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా కాన్సెప్ట్ పట్ల ఆయనే ఎంతో ఎగ్జైటెడ్‌గా ఉన్నారని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల వరుస విజయాలతో టాప్ ప్రొడక్షన్ హౌస్‌గా నిలిచిన మైత్రి సంస్థ.. 'ఇరుముడి'ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాత ఈ సినిమాను అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# సత్యదేవ్ 'రావు బహదూర్' విడుదల వాయిదా.. కొత్త డేట్ ఫిక్స్!




వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే విడుదలైన పోస్టర్లు మరియు 'ఓ సుందరి' సాంగ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచాయి.



# మంచులో మెరిసిన సమంత.. గ్లామర్‌తో పాటు తన ఆలోచనలతోనూ ఆకట్టుకున్న టాలీవుడ్ క్వీన్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు మరోసారి తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. ప్రముఖ మ్యాగజైన్ "ది నాడ్" మే 2026 ఎడిషన్ కోసం సమంత చేసిన లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. గ్లామర్, ఎలిగెన్స్, స్టైల్ అన్నీ కలిసిన ఈ ఫోటోషూట్‌లో సమంత పూర్తిగా కొత్త అవతారంలో కనిపించి అభిమానులను ఫిదా చేస్తున్నారు. ఈ షూట్‌లో సమంత ధరించిన ప్రతి అవుట్‌ఫిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా డీప్ నెక్ డిజైన్‌తో ఉన్న మెటాలిక్ మెష్ గౌన్‌లో ఆమె లుక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. మంచు నేపథ్యంతో చేసిన ఈ ఫోటోషూట్‌లో సమంత ఒక దేవకన్యలా కనిపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. డ్రెస్‌కు జత చేసిన అద్దాల టాసెల్స్, స్టైలిష్ మేకోవర్ మొత్తం షూట్‌కు ఒక డ్రామాటిక్ టచ్ ఇచ్చాయి. ఇక మరో లుక్‌లో ఐవరీ కలర్ ముత్యాల డ్రెస్‌లో సమంత మరింత గ్రేస్‌ఫుల్‌గా మెరిసిపోయారు. ప్రత్యేకంగా చేత్తో కుట్టిన ముత్యాలతో డిజైన్ చేసిన ఈ అవుట్‌ఫిట్‌కు బుల్గారీ జ్యువెలరీ, రెనే కావిల్లా ఫుట్‌వేర్ జత కావడంతో ఆమె లుక్ మరింత రిచ్‌గా మారింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండగా, ఫ్యాన్స్ "సామ్ అంటే స్టైల్‌కు మరో పేరు" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ ఫోటోషూట్ కేవలం గ్లామర్‌కే పరిమితం కాలేదు. ఈ సందర్భంగా సమంత చేసిన వ్యాఖ్యలు కూడా ఆసక్తికరంగా మారాయి. "ఈ సినిమాలో హీరో ఎవరు?" అని అడిగితే.. "నేను ఇకపై అలాంటి సినిమాలు చేయడం లేదు" అంటూ సమంత కూల్‌గా సమాధానం ఇచ్చారు. తాను ఎంచుకునే సినిమాల్లో కథే అసలైన హీరో అని, నటుల కంటే కథకు ప్రాధాన్యత ఎక్కువగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. మహిళల భావోద్వేగాలు, ఆలోచనలకు ప్రతిబింబంగా ఉండే పాత్రలనే ఇప్పుడు ఎంపిక చేసుకుంటున్నానని సమంత వెల్లడించారు. సినిమా ప్రపంచంలో మార్పు రావాలంటే రిస్క్ తీసుకోవాల్సిందేనని ఆమె అభిప్రాయపడ్డారు. సమంత మాటలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



# 'పని రాక్షసుడు' నాని.. 'ప్యారడైజ్' కోసం నేచురల్ స్టార్ పడుతున్న కష్టం ఇదే!

నాని.. ఈ పేరు ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో ఒక బ్రాండ్‌గా మారిపోయింది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన, తన టాలెంట్, కష్టంతో నేచురల్ స్టార్ స్థాయికి ఎదిగారు. ప్రతి పాత్ర కోసం పూర్తిస్థాయిలో సిద్ధమయ్యే నాని డెడికేషన్ గురించి ఇండస్ట్రీలో ప్రత్యేకంగా మాట్లాడుకుంటుంటారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న అవైటెడ్ మూవీ ప్యారడైజ్ కోసం నాని పడుతున్న కష్టం గురించి ఆయన జిమ్ ట్రైనర్ విశ్వ భరత్ వెల్లడించిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న విశ్వ భరత్.. నానితో తన ప్రయాణం ఎలా మొదలైందో చెప్పుకొచ్చాడు. హిట్ 2 సమయంలో నానితో పని చేయడం ప్రారంభించానని, అప్పటి నుంచి ఆయన డెడికేషన్‌ను దగ్గరగా చూస్తున్నానని వెల్లడించాడు. "నాని అన్న పని విషయంలో నిజంగానే రాక్షసుడు. సోషల్ మీడియాలో కొంతమంది ఆయనపై నెగెటివ్ కామెంట్లు చేస్తుంటే నాకు కోపం వస్తుంది. ఎందుకంటే ఆయన ఎంత కష్టపడతారో నేను దగ్గరగా చూస్తున్నాను" అని విశ్వ పేర్కొన్నాడు. ప్రస్తుతం 'ప్యారడైజ్' షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో సాగుతోందని, ఆ సినిమా కోసం నాని తన శరీరాన్ని పూర్తిగా మార్చుకుంటున్నారని తెలిపాడు. "ఉదయం 5 గంటలకు లేచి, 6 గంటలకే సెట్స్‌లో ఉంటారు. సాయంత్రం 7 గంటల వరకు యాక్షన్ సీన్లు చేస్తూనే ఉంటారు. రోప్స్ కట్టుకుని చేసే యాక్షన్ సీక్వెన్స్‌ల వల్ల బాగా అలసిపోతారు. అయినా అక్కడితో ఆగరు" అని విశ్వ చెప్పాడు. షూటింగ్ ముగిసిన తర్వాత కూడా నాని విశ్రాంతి తీసుకోకుండా వర్కౌట్ కొనసాగిస్తారని వెల్లడించాడు. సాయంత్రం ఆయన అసిస్టెంట్ నుంచి నాకు కాల్ వస్తుంది. నాని అన్న 40 నిమిషాలు ఇంట్లో ఉంటారు.. వర్కౌట్ చేస్తారు అని చెప్తారు. అప్పటికే ఉదయం నుంచి షూటింగ్‌లో అలసిపోయి ఉన్నా, మరో 45 నిమిషాలు కచ్చితంగా జిమ్ చేస్తారు. ఇవాళ వదిలేద్దాం అని ఎప్పుడూ అనరు అంటూ నాని క్రమశిక్షణను ప్రశంసించాడు. నాని తన పాత్రల కోసం ఎంతగా కష్టపడతారో చెప్పేందుకు విశ్వ మరో ఉదాహరణ కూడా ఇచ్చాడు. జెర్సీ సినిమా కోసం నాని ప్రత్యేకంగా క్రికెట్ శిక్షణ తీసుకున్నారని గుర్తుచేశాడు. "ఆ సినిమాలో అర్జున్ పాత్ర కోసం ఆయన పూర్తిగా క్రికెటర్‌లా మారిపోయారు. ఆయన ఆట చూసి మాజీ భారత క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా మెచ్చుకున్నారు. 'నువ్వు నిజంగానే ప్రొఫెషనల్ క్రికెటర్‌లా ఆడావు' అని చెప్పారట" అని విశ్వ వెల్లడించాడు. ఇప్పుడు 'ప్యారడైజ్'లో జడల్ పాత్ర కోసం కూడా అదే స్థాయిలో కష్టపడుతున్నారని చెప్పాడు. విశ్వ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాని అభిమానులు "ఇంత డెడికేషన్ ఉన్న హీరోకే విజయాలు వస్తాయి , నేచురల్ స్టార్ అంటే ఇదే" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967